క్లుప్తంగా

బ్యాడ్మింటన్ నేషనల్ కోచ్‌గా శ్రీధర్



వరంగల్ అర్బన్ : గోవాలో అక్టోబర్ మూడు, నాలుగు వారాల్లో జరుగనున్న బ్యాడ్మింటన్ పోటీలకు బల్దియా బ్యాడ్మింటన్ కోచ్ ఎం.శ్రీధర్ ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీలకు శ్రీధర్ కోచ్‌గా వ్యవహరించనున్నారు.

నూతన కమిటీ

వరంగల్: వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న కో–ఆపరేటివ్ సొసైటీ నూతన కమిటీని సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిట్ల కృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఎండి.అలీ, ప్రధాన కార్యదర్శిగా సామల రాజు, సహాయ కార్యదర్శిగా నమిండ్ల సూరయ్య, కోశాధికారిగా ఇప్ప కాయల మురళితో పాటు 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. సమావేశంలో వ్యాపారులు పాపని భాస్కర్, బూర ప్రకాశ్, గాదె శేఖర్, మహేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంకీర్త్‌కు బ్రాంజ్ మెడల్

కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్‌లో మంగళవారం సౌత్ జోన్ బాక్సింగ్ కాంపిటీషన్‌లో పాల్గొని బ్రాంజ్‌మెడల్‌ను సాధించిన ఎం.సంకీర్త్‌కు పలువురు స్వాగతం పలికి అభినందించారు. ఆర్‌పీఎఫ్ సీఐ ఎం.సంజీవరావు కుమారుడు వరంగల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. చైన్నైలో ఈ నెల 14 నుంచి 16 వరకు జరిగిన అండర్–17 సౌత్ జోన్ బాక్సింగ్ 75 కేజీల వేయిట్ క్యాటగిరి విభాగం పోటీలో బ్రాంజ్ మెడల్ సాధించాడు.

భాస్కర్‌కు డాక్టరేట్




కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం పరిశోధకుడు భాస్కర్‌కు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. టూ వర్డ్స్ సింథిసిస్ ఆఫ్ టెట్రాహైడ్రో పైరాన్ యూనిట్ ఆఫ్ యాంపిడినల్–3అండ్ నోవల్ హైబ్రిడ్ బయాలజికల్ ఎవాల్యూయేషన్ అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికాధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఐఐసీటీ సైంటిస్టు డాక్టర్ జెఎస్ యాదవ్ పర్యవేక్షణలో భాస్కర్ తన పీహెచ్‌డీని పూర్తి చేశాడు. సిద్దిపేటకు చెందిన భాస్కర్ ప్రస్తుతం కరీంనగర్ ఎస్ఎస్ఆర్ ప్రభుత్వ కళాశాలలో కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని 11కేవీ సబ్ స్టేషన్‌లో బుధవారం విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని డీఈఈ శంకేశి మల్లికార్జున్ మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. మరమ్మతుల దృష్ట్యా బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని తెలిపారు. సెంట్రల్ పబ్లిక్ లేన్, మైమా స్టర్ ఏరియా, శంభునిపేట, రంగశాయిపేట, తెలంగాణ కాలనీ, సాయినగర్ కాలనీ, రామాలయం ఏరియా, నాగమయ్య టెంపుల్ లేన్, టీచర్స్ కాలనీ, ఫోర్ట్‌రోడ్డు, పెట్రోల్‌పంపు ఏరి యా, అన్నపూర్ణ కాంప్లెక్స్, సాయిబాబా టెంపుల్‌లేన్, పద్మశాలి స్ట్రీట్, మైమాస్టర్ స్కూల్ లేన్, విశ్వనాథకాలనీ, గిరిప్రసాద్‌నగర్, గణేష్‌నగర్, రుద్రమాంబ నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తనుందని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని డీఈఈ కోరారు.

ఆన్‌లైన్ పేమెంట్స్‌పై అవగాహన



కాజీపేట అర్బన్ : విద్యుత్ బిల్లుల చెల్లింపు ఆన్‌లైన్ పేమెంట్స్‌పై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం వరంగల్ డీఈ మల్లికార్జున్ విడుదల చేశారు. సమయం, ఖర్చు, శ్రమ తగ్గించుకుంటు ఇంటి వద్ద నుంచే మొబైల్, ట్యాబ్, డెస్కటాప్, ల్యాప్‌టాప్‌ల నుంచి బిల్లులను చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఏఓ కమలాకర్, గణేష్, సర్వేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కాజీపేట: కాజీపేట బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం వరంగల్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కోరుతూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ పసునూరి మనోహర్ ముద్రించిన వాల్‌పోస్టర్లను తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజ్, బోడ దశరత్ కుమార్, జీవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ

కేయూ క్యాంపస్: తెలంగాణా ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ అని కేయూ వైస్‌చాన్స్‌లర్ తాటికొండ రమేష్ సతీమణి భావన అన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో పరీక్షల విభాగం ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలను గౌరమ్మ దీపారాధన చేస్తూ ఆమె ప్రారంభించారు.

విద్యారణ్యపురి : తెలంగాణ సంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మేంద్ర అన్నారు. ముఖ్యఅతిథిగా డీఐఈఓ గోపాల్ పాల్గొని వేడుకలను ప్రారంభించారు.

హన్మకొండ కల్చరల్ : హనుమకొండలోని ఏకశిల పార్కులోని శ్రీసీతారామాంజేయస్వామి దేవాలయ ప్రాంగణంలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘంసంఘం రాష్ట్ర బాధ్యులు పరాంకుశం నీలా వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సంబురాల్లో జిల్లా బతుకమ్మ సంబురాల ఇన్‌చార్జ్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరునగరి రవికుమార్, జిల్లా అధ్యక్షులు పరాంకుశం వేంకటగిరిధరకృష్ణ, పాల్గొన్నారు.

కాజీపేట: కాజీపేట రామాలయం ప్రాంగణంలో మంగళవారం మహిళలు బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తిపోయింది.



కేయూ క్యాంపస్ : బతుకమ్మ వేడుకలను ప్రారంభిస్తున్న తాటికొండ భావన



హన్మకొండ కల్చరల్ : సంబురాల్లో పాల్గొన్న చాత్తాద శ్రీవైష్ణవ సంఘం సభ్యులు



కాజీపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నయీంనగర్ : మోషన్ కాలేజీలో..

ఇజ్రాయిల్ దాడులను ఖండించండి



ఇఫ్టూ కార్యాలయంలో మాట్లాడుతున్న బాలరాజు

వరంగల్ : గత కొన్ని రోజులుగా పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ ప్రభుత్వం చేస్తున్న దురాక్రమణ దాడులను ప్రజలు ఖండించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు రాచర్ల బాలరాజు, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎల్బీనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ ప్రభుత్వం జరుపుతున్న దాడులను నిరసిస్తూ ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎర్ర జయబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పాలస్తీనా ప్రజలు తన సొంత భూమిలోనే పరాయివాళ్లుగా బతికే స్థితికి సామ్రాజ్యవాద దేశాలు నెట్టివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దురాక్రమణలకు వ్యతిరేకంగా స్వతంత్ర పాలస్తీనా దేశం కోసం పోరాడుతున్న ప్రజలకు సంఘీభావం తెలపాలని వివిధ వర్గాలను ప్రజలను వారు కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షుడు బన్న నర్సింగం, ఇనుముల కృష్ణ, మన్నే కరుణాకర్, ఎండీ.అక్బర్, శంకర్‌లింగం, గంద్రతి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్‌లో తనిఖీలు

కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్‌లో సికింద్రాబాద్, కాజీపేట రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బంది మంగళవారం తనిఖీలు చేపట్టారు. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డిప్యూటీ సీసీఎం పీ.ఎం.సుకేష్ దీపక్ ఆధ్వర్యంలో కాజీపేట, వరంగల్ మీదుగా ప్రయాణించే రైళ్లలో సుమారు 30 మంది టికెట్ చెకింగ్ స్టాఫ్ తనిఖీలు చేపట్టారు. టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని జరిమానాలు విధించినట్లు స్థానిక రైల్వే కమర్షియల్ అధికారులు తెలిపారు. తనిఖీల్లో కాజీపేట సీటీఐ జనరల్ విజయ్‌కుమార్, సీసీఐ సజ్జన్‌లాల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



కేయూ క్యాంపస్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని యువత క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఆచార్య జి.హనుమంతు అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. యువతలో స్నేహభావాన్ని పెంపొందించడానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీనివాస్, కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సుచందర్, జిల్లా నాయకులు అనిల్, ప్రణయ్, సమ్మన్న, రాజు పాల్గొన్నారు.

ఓంకార్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మించాలి



ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

వరంగల్ చౌరస్తా : స్వర్గీయ మద్దికాయల ఓంకార్ స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఓదెల రాజయ్య తెలిపారు. మంగళవారం వరంగల్ అబ్బనికుంట తెలంగాణ రైతు భవన్‌లో మద్దికాయల ఓంకార్ 15వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూలామాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఓంకార్‌ను రైతులు గెలిపించారని పేర్కొన్నారు. వీరి పోరాట స్ఫూర్తితో దేశానికి అన్నంపెట్టే రైతాంగానికి భూములు పంచడం లాంటి అనేక కార్యక్రమాలన నిర్వహించడం, హక్కులను కాపాడటం లాంటి అనే క కార్యక్రమాలను నిర్వహించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిర్ల రవీందర్, మోకిడి పేరయ్య, బల్లు ఎల్లయ్య, బరపాటి రవీందర్, లచ్చులు పాల్గొన్నారు.

'ఇనుగాల'కు టికెట్ ఇవ్వకుంటే రాజీనామా



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

నయీంనగర్: పరకాల కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇనుగాల వెంకటరామిరెడ్డికే ఇవ్వాలని లేకుంటే పరకాల నియోజకవర్గం పట్టణ, మండల, గ్రామ, బ్లాక్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, డివిజన్, పీఏసీఎస్ చైర్మన్లు అందరం మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని పరకాల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాపురం రమేష్ మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీని కాపాడుకుంటూ కార్యకర్తలకు అండగా ఉండి సర్పంచ్‌లను, ఎంపీటీసీలను గెలి పించుకున్న ఇనుగాలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ, మండల, గ్రామ, బ్లాక్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, డివిజన్, పీఏసీఎస్ చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ స్థాయి సమావేశం

రామన్నపేట: వరంగల్ కేఆర్ గార్డెన్‌లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తూర్పు నియోజకవర్గ బూత్ స్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథులుగా మాజీ కేంద్ర మంత్రి పొన్‌రాధాకృష్ణన్, జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్ హాజరై మాట్లాడారు.

మహా అన్నదానం

రామన్నపేట : వరంగల్ శ్రీ శృంగేరి శంకరమఠంలో శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం ప్రధాన అర్చకులు సంగమేశ్వర జోషి ఆధ్వర్యంలో అర్చకులు చంద్రశేఖరశర్మ, సాయి గణేష్ శర్మ, విశాల్ శర్మ, వివేక్‌శర్మలు శ్రీ శారదంబ అమ్మవారికి శ్రీ చంద్రమౌళీశ్వర స్వామికి అభిషేకం విశేష పూజలు నిర్వహించారు. ఆనంతరం దేవాలయంలో ఆయుష్య హోమం నిర్వహించారు. అమ్మవారికి మహా మంగళహారతులు అనంతరం అన్నదానం జరిగింది. గజ్జల రంజిత్‌కుమార్ బృందం ప్రదర్శించిన పేరిణీ నృత్యం భక్తులను ఆకట్టుకుంది.

సంక్షిప్త వార్తలు

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కాజీపేట రూరల్ : కాజీపేట రైల్వే దేవాలయ సముదాయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు, అమ్మవారి శరన్నవరాత్రోత్సవాలతో నిత్యపూజలు, అర్చన, అభిషే కాలు జరుగుతున్నాయి. ఈ నెల 15 నుంచి 25 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు, అ మ్మవారి శరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులు ఎ.ఎస్.ఆర్.ప్రసాదరావు,పరుశరాములు తెలిపారు. రాత్రి రైల్వేదేవాలయ సముదాయం నుంచి ఊరేగింపు నిర్వహించారు.

కానిస్టేబుల్ ఔదార్యం

కాజీపేట అర్బన్ : పోగొట్టుకున్న పర్స్‌ను బాధితుడికి అప్పగించి ఓ కానిస్టేబుల్ ఔదార్యం చాటుకున్న ఘటన మంగళవారం 31వ డివిజన్‌లోని న్యూశాయంపేట చౌరస్తాలో చోటుచేసుకుంది. గీసుకొండకు చెందిన ప్రదీప్ సోమవారం హన్మకొండకు వచ్చి పని ముగించుకొని ఇంటికి బయలుదేరే సమయంలో హన్మకొండలోని కాళోజీ సెంటర్‌లో ప ర్స్‌ను పోగొట్టుకున్నాడు. అక్కడ విధులు ని ర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సాజీద్ పర్స్ ను గమనించి పర్స్‌లోని ఆధారాలతో ప్ర దీప్‌కు సమాచారం అందించాడు. ప్రదీప్ న్యూశాయంపేటకు వచ్చి పర్స్‌ను అందజేసినట్లు తెలిపారు. పర్స్‌లో రూ.2300 నగదు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఏటీఎం కార్డులను అందజేశాడు. ప్రదీప్ కృతజ్ఞతలు తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి



సాంబయ్య (ఫైల్)

హసన్‌పర్తి : స్వాతంత్ర్య సమరయోధుడు, హసన్‌పర్తి మా జీ సర్పంచ్ కోడెల సాంబయ్య (93) అనా రోగ్యంతో మంగళవారం మృ తి చెందాడు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో నెలరోజుల పాటు జైలు జీవితాన్ని అనుభవించారు. సాంబయ్య మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చా ర్జ్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.


సంబురాలను విజయవంతం చేయాలి

మామునూరు : ఈనెల 21న బొల్లికుంటలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబురాలను విజయవంతం చేయాలని హన్మకొండ రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, ఏఎంసీ డైరెక్టర్ తుమ్మ రవీందర్‌రెడ్డి , పీఏసీఎస్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత పిలుపునిచ్చారు. మంగళవారం 17వ డివిజన్ బొల్లికుంటలో కార్పొరేటర్ గద్దె బాబు అధ్యక్షతన బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథులుగా వా రు హాజరై మాట్లాడారు. వేడుకలకు ఎమ్మె ల్యే చల్లా సతీమణి జ్యోతి రానున్నారని తెలిపారు. సమావేశంలో దామోదర్, మారపాక రాజీవ్ గాంధీ, సుధాకర్, పాల్గొన్నారు.

రాజునాయక్‌కు పరామర్శ

కేయూ క్యాంపస్ : దుగ్గొండి మండలం బికాజిపల్లిలో ఈనెల 14న నిరుద్యోగ యువతి ప్రవళిక అంతిమయాత్రలో పాల్గొన్న కేయూ జేఏసీ విద్యార్థి నాయకులు, గిరిజన శక్తి వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోతురాజు నాయక్‌పై పో లీసులు, బీఆర్‌ఎస్ నాయకులు దాడి చేయటంతో రాజునాయక్‌కు ము క్కుకు తీవ్ర గాయమైందని కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు తెలిపారు. మూడురో జులుగా హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రాజు నాయక్‌కు చికిత్స పొందుతున్నాడు. పలు విద్యార్థి సంఘాల బాధ్యులు రాజునాయక్‌ను పరామర్శించారు. పరామర్శించిన వారిలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడపాక విజయ్ కన్నా, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్, పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి వెంకటరెడ్డి, రాజు ఉన్నారు.

అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా...



సమావేశంలో మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్

వరంగల్: ఖిలావరంగల్ ఖుష్‌మహల్ వద్ద ఓ ప్రైవేట్ ఛానల్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో నగర అభివృద్ధిపై ప్రశ్నిస్తే బీఆర్‌ఎస్ నేతలు దాడులు చేయడం హేయమైన చర్య అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డాక్టర్ వన్నాల వెంకటరమణలు అన్నారు. మంగళవారం దేశాయిపేట రోడ్డులోని బీజేపీ తూర్పు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తూర్పులో జరిగిన నగర సమస్యలపై, అభివృద్ధిపై, వారి విధానాలపై చర్చ జరుగుతున్న క్రమంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యే నగర అభివృద్ధిలో విఫలమయ్యాడనే ఆరోపణలకు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసహనంతో వ్యక్తిగత దూషణలకు పాల్పడడం చాలా దుర్మార్గమని అ న్నారు. ఎమ్మెల్యే ప్రోద్బలంతో సుమారు 300 బీ ఆర్‌ఎస్ కార్యకర్తలు మాపై, మా కార్యకర్తలపై ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారన్నారు. దాడిలో బీజేపీ కార్యకర్తలు సిద్ధం నరేష్, మేరుగు అజయ్, ఇనుముల రాజు, అంకాల జనార్ధన్, బైరి శ్యాం ఉన్నారని తెలిపారు.

ఎమ్మెల్యే నరేందర్‌కు అభినందనలు

కాశిబుగ్గ : వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫాం అందుకుని వచ్చిన సందర్భంగా జాగృతి తూర్పు అధ్యక్షుడు పెండ్యాల సోనిబాబు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పులో మరోమారి నరేందర్ ఎమ్మెల్యేగా గెలుస్తున్నాడని అన్నారు.



హన్మకొండ కల్చరల్ : రోహిణి అలంకరణలో..



హన్మకొండ అర్బన్: చంద్రాఘంటా అలంకరణలో..



కాజీపేట : అన్నపూర్ణాదేవీగా..

అమ్మవార్లకు మహిళల ప్రత్యేక పూజలు



ఖిలావరంగల్ : లలితాదేవికి సామూహికంగా సౌందర్యలహరి పారాయణం పూజ చేస్తున్న మహిళలు



మడికొండ: ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..

హన్మకొండ కల్చరల్ : వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న శ్రీరాజరాజేశ్వరీదేవి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అర్చకులు ఎల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని రోహిణిగా అలంకరించి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

హన్మకొండ అర్బన్ : నగరంలోని శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో పద్మాక్షి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మూడో రోజు పద్మాక్షి అమ్మవారు భక్తులకు చంద్రఘంటా అలంకరణలో దర్శనమిచ్చినట్లు అలయ ప్రధాన అర్చకులు నాగిళ్ల శంకర్ శర్మ తెలిపారు. అనంతరం అలయంలో చండీహోమం, అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగిళ్ల షణ్ముక పద్మనాభ అవధాని, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కాజీపేట: స్వయంభు శ్రీశ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో కొలువైన దుర్గ మాతను మంగళవారం భక్తులు అన్నపూర్ణదేవీగా అలంకరించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయిన వోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయంలో కొలువు దీరిన సిద్ధి, బుద్ధి సమేత శ్వేతార్కుడికి నిత్యకల్యాణ వేడుకలను జరిపించడంతో పాటు భక్తులకు అన్నదానం చేశారు.

ఖిలా వరంగల్: శివనగర్ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని శ్రీలలితాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరా త్రుల సందర్భంగా మంగళవారం ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వర్లు చార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవంగా సౌందర్యలహరి పారాయణం, శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అమ్మవారు గాయిత్రీ మాతగా దర్శనమిచ్చారు. మంచాల కృష్ణమూర్తి, రవికంటి అశోక్, శ్రీరాం రాజేష్, విమల, త్రివేణి, విజయ, నాగమణి, శ్రీదేవి, వాసవి మహిళలు పాల్గొన్నారు.

రావణవధ ఏర్పాట్లకు శంకుస్థాపన



మడికొండ : కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తున్న మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్

మడికొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్ మడికొండలోని శ్రీ మెట్టురామలింగశ్వర స్వామి ఆలయం పక్కన అయోధ్యపురం రోడ్డులోని రామలీలా మైదానంలో రావణవధకు ఏర్పాట్లకు మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా రావణవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బిల్లా రవీందర్, కొప్పుల నవీన్‌యాదవ్, కుర్ల మోహన్, దువ్వ విజయ్, వస్కుల శ్రీనివాసు, నాగరాజు, కడమంచి సాయిలు, గడసు రాజు, భాస్కర్, రఘు, కంచనపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్: తూర్పుకోటలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ అన్నారు. మంగళవారం 37వ డివిజన్‌లో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆటస్థలం, రావణవధ ఏర్పాట్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయం కావడంతో ఆర్భాటాలు లేకుండా ఎమ్మెల్యే నరేందర్ సహకారంతో ఉత్సవాల నిర్వహణకు అందరు సహకరించాలని కోరారు. దూడయ్య, విజయ్, సురేష్, వాసుదేవ్, రవి, ఉమేష్, ధర్మరాజు, కర్ణాకర్, బెడద వీరన్న, రఘు రమేష్ ఉన్నారు.

ఆలయానికి కుర్చీల అందజేత

కాశిబుగ్గ : వరంగల్ దయానందకాలనీలోని శ్రీకనకదుర్గామాత దేవాలయానికి చిమ్మని లత–నవీన్‌కుమార్ దంపతులు 20 కుర్చీలు, ఆదర్శ మహిళా అసోసియేషన్ వారు 5 కుర్చీలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.